# దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు..!!


- మానవ జీవితంలో ఆధ్యాత్మిక చింతన కలిగివుండాలి
- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్





**తొలి అక్షరం/నెల్లికుదురు/జూన్ 8:** దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని మదన తుర్తి గ్రామంలో శ్రీ మార్కండేయ స్వామి, పార్వతీ, గణపతి, సుబ్రహ్మణ్య, నందీశ్వర నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం విజయ్ శర్మ సంపత్ శర్మ శ్రీనివాస్ శర్మ ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్త మార్కండేయ స్వామి వారిని దర్శనం చేసుకున్న అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకుతీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ, మీ ఊరి పై ఆ దేవుడి అనుగ్రహం ఉండాలన్నారు.ఈ గ్రామానికి సకల దేవతల ఆశీర్వాదాలు ఉండాలని అదే విధంగా ఈ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో పడి పంటలు,ఆయు రారోగ్యాలతో చల్లగా ఉండాలని అదేవతను వెడుక్కున్నారు. అంతేకా కుండా ఈ దేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఇంత మంచిగా జరుపుకున్న భక్త మార్కండేయలను అభినందిస్తూ ఊరి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ ఊరిపై ఆ దేవుని ఆగ్రహం ఉండాలని కోరారు

**దేవుడి అనుగ్రహంతోనే మహా అన్నదానం: మంగి రవి ట్రాఫిక్ ఏఎస్ఐ..** శ్రీ భక్త మార్కండేయ స్వామి పార్వతి గణపతి సుబ్రహ్మణ్య నందీశ్వర నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గ్రామంలో మంగి రవి, విజయ దంపతులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మంగిరవి మాట్లాడుతూ, దేవుడి అనుగ్రహంతోనే గ్రామంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమంలో దేవాలయాలు నిర్మాణాలు విగ్రహ ప్రతిష్టాపన అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, భవిష్యత్తులో ఇలాంటి అనేక కార్యక్రమాలు పాలుపంచుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆ దేవుని అనుగ్రహం ఎల్లవేళలా గ్రామస్తులపై ఉండాలని, ఇలాంటి అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తు న్నామన్నారు. భక్త మార్కండేయ విగ్రహ దాత కొప్పు కర్ణాకర్,మార్కండేయ ప్రతిష్ట నిర్వాహకులు అనంతుల వెంకటేష్, కొప్పు శ్రీను, రాము, వెంకన్న ,శ్రీను, ఆమంచి రమేష్ ,కోప్పు లక్ష్మణ్,వెంకటేశ్వర్లు, లతో పాటు డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి,రాష్ట్ర కిసాన్ సెల్ కో ఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్ నాయక్ నాయకులు పయ్యావుల బిక్షం,గంకిడి ఎల్లారెడ్డి,ఆలయం కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి మంత్రి పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 8:** నిజమైన తెలంగాణ ఉద్యమకారుడు ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన నిజమైన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించివారికి 250 చదరపు గజాల స్థలము 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ఉద్యమకారుల ఫోరంరాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినారు

# కేబినెట్ విస్తరణలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలి

- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 08:** విద్యా రంగంలో అనుభవం ఉన్న, సామాజిక న్యాయంపై నిబద్ధత కలిగిన నాయకుడిని మంత్రిగా నియమించాలి విద్యాశాఖ బడ్జెట్ వినియోగం, కార్యక్రమాల అమలులో పారదర్శకతను నిర్ధారించడానికి మంత్రి నిరంతరం పర్యవేక్షించాలి.తెలంగాణ కేబినెట్ విస్తరణలో విద్యాశాఖ కేటాయింపు అవసరం తెలంగాణ రాష్ట్రంలో ఈ రోజు, జూన్ 8, 2025న జరగబోయే కేబినెట్ విస్తరణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక అంశంగా మారింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, గత 15 నెలలుగా విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించకుండా, ఈ శాఖను ముఖ్యమంత్రి స్వయంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో, కేబినెట్ విస్తరణలో విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రిని కేటాయించాలనే డిమాండ్ చేస్తున్నాము.తెలంగాణ రాష్ట్రం యొక్క భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉంది. విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి నియామకం రాష్ట్ర విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే కాక, సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించడంలో కూడా దోహదపడుతుంది. ఈ రోజు జరిగే కేబినెట్ విస్తరణలో విద్యాశాఖ కేటాయింపు ఒక సానుకూల అడుగుగా ఉంటుందని ఆశిద్దాం

# తిరుపతన్న...నీకు ఎవరు సాటి రారన్న

- క్రిస్టియన్ కాలనీ అభివృద్దే నీ ధ్యేయం... ప్రజల సంక్షేమమే నీ తపన

చెంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్టియన్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- జూనియర్ కళాశాల నిర్మాణానికి రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి తౌడిశెట్టి స్వరాజ్ బాబు 11 వేల రూపాయల విరాళం





**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 08:** క్రిస్టియన్ కాలనీ అభివృద్ధి కొరకై కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతిరెడ్డి అహర్నిశలు, అలుపెరగకుండా శ్రమిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ మధ్యకాలంలో నిరంతరాయంగా పెండింగ్ లో ఉన్న కరెంటు సమస్యలను తీర్చి క్రిస్టియన్ కాలనీలో వెలుగులు విరజిల్లే విధంగా నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న విద్యుత్ సమస్యను తీర్చాడు. అదేవిధంగా ఈరోజు క్రిస్టియన్ కాలనీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరు క్రిస్టియన్ కాలనీకి ఆహ్వానించి ఆయనతో పాటు కాలనీలో పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీ పెద్దలతో అడిగి తెలుసుకున్నాడు. ఏమన్నా సమస్యలు ఉంటే త్వరగా పూర్తి చేస్తానని కాలనీలోని కొంతమంది పెద్దలతో మాట్లాడారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కాలనీకి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి తౌడిశెట్టి స్వరాజ్ బాబు 11 వేల రూపాయల చెంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు చెక్కును అందజేశారు. కళాశాల నిర్మాణానికి చెక్కు రూపకంగా విరాళం అందించినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ , బస్వం. నడి కూడా యాదగిరి బచ్చల నరేష్, శ్రీకాంత్ రెడ్డి, ముబారక్ అలీ చిన్న, మంగ అశోక్ దిలీప్, మాధవ్, లక్ష్మణ్, మహమూద్. కిషోర్, వన్నాడ వెంకటేష్ గౌడ్, మానవపాటి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన కందిమల్ల గోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 8:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన సుర్వి.మురళి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కందిమల్ల గోపాల్ రెడ్డి మురళి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించినారుఈ కార్యక్రమంలో తాజా మాజీ వైసీపీ నాగటి ఉపేందర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి పెరుమాండ్ల నవీన్ నోముల ప్రవీణ్ ముత్యాల శివ నోముల శివ నోముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఎక్కడ పోగొట్టుకున్న మో అక్కడే వెతుకోవాలి:నీలం వెంకటేశం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 08:** రోడ్డుమీద పారేసుకున్న వస్తువు ఇంట్లో వెతికితే దొరకదు. ఓటమి కూడా పోగొట్టుకోవటం లాంటిదే. ఎక్కడ విఫల మయ్యామో అక్కడే విజయం సాధించాలి. అది ఏ రంగమైనా కావచ్చు. ఓడిపోయామని లక్ష్యాన్ని మార్చుకోవటం,ప్రయత్నాన్ని విరమించటం, నిరాశతో కుంగిపోవటం... పిరికివాళ్ల లక్షణాలు. అపజయం విజయానికి ముందు దశ. గెలవడానికి సోపానం. నిఘంటువుల్లో విజయానికి వ్యతిరేకపదం అపజయం కావచ్చు. నిజజీవితంలో వైఫల్యం ఓటమికి పర్యాయపదం కానేకాదు. విజయానికి బంధువులుంటారు కానీ అపజయం అనాథ అని లోకోక్తి. విజేతల జీవిత కథలు అందరినీ ఆకర్షిస్తాయి. కానీ ఓడిపోయినవారి కథలను ఎవరూ పట్టించుకోరు. నిజానికి అవే ఇతరులకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఎలా ఉండాలో తెలుసుకోవడం ఎంత ముఖ్యమో ఎలా ఉండకూడదో గ్రహించడమూ అంతే అవసరం. జీవితంలో గమ్యాన్ని చేరుకోవాలంటే అవరోధాల్ని ఎదుర్కోవాలి. గొప్పవాళ్లలో ఎవరి చరిత్రను తరచి చూసినా ఎన్నో పరీక్షలు ఎదుర్కొని ఓటములను అధిగమించి నిగ్గుతేలడం కన్పిస్తుంది. ఆల్బర్ట్ ఐన్ స్టీన్ కి నాలుగేళ్ల వరకూ మాటలు రాలేదు.స్కూల్లో ఉపాధ్యాయులు మొద్దబ్బాయన్నారు. శ్రీలంకకు చెందిన ఇర్ఫాన్ హఫీజ్ పన్నెండేళ్లు చక్రాల కుర్చీకే పరిమితమై ఆతర్వాత అదీ కష్టమై పూర్తిగా మంచం పట్టాడు. కేవలం ఒక్క వేలితో ఐఫోన్ సహాయంతో మూడు పుస్తకాలు రాశాడు. ఇలాంటి ఉదంతాలెన్నో. అందుకే స్టీవ్ జాబ్స్ నిఘంటువుల్లో 'ఫెయిల్యూర్ అనే మాటకు పాత అర్థం తీసేసి 'ఫీడ్ బ్యాక్ అనే అర్థమివ్వాలంటాడు.కొందరు దేనికైనా అదృష్టం ఉండాలంటారు. కష్టపడి పనిచేసి లక్ష్యం సాధించే విషయాల్లో ఆప్రసక్తి అనవసరం. కృషి, పట్టుదల, నైపుణ్యం ఉన్నవారెప్పుడూ విజేతలే. ఆయోగ్యతలు లేనిదే ఏఅదృష్టమూ విజయాన్ని తెచ్చివ్వదు. చాలామంది గెలుపుని ధనసంపాదన కోణంలోంచే చూస్తారు. ప్రపంచంలో అత్యంత ధనవంతులుగా గుర్తింపు పొందుతున్న వారందరూ వంశపారంపర్యంగా సంక్రమించిన వ్యాపార సామ్రాజ్యాల వల్లనే ఆగుర్తింపు పొందడం లేదు.కింది స్థాయి నుంచి ఒక లక్ష్యంతో పట్టు దలతో క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అందుకున్నవారూ ఉన్నారు. వారి ప్రస్థానంలో ఆటంకాలు, వైఫల్యాలు అనివార్యంగా ఉంటాయి. గమ్యంపై స్పష్టమైన అవగాహన, ఆత్మ విశ్వాసం,ప్రణాళికాబద్ధంగా పనిచేయడం,దూరదృష్టి, అవహేళనల్ని లెక్క చేయకుండా ధైర్యంగా ముందుకెళ్లడం వారిని విజయతీరానికి చేర్చాయి. అపజయాలు కలిగిన చోటే గెలుపు పిలుపు వినిపించడమంటే అదే! అంటున్న నీలం వెంకటేశం.

# ప్రభుత్వ బడులే.. భవిష్యత్తుకు సోపానాలు..

- సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ కుమార్..



**తొలి అక్షరం/నెల్లికుదురు/8:** ప్రభుత్వ బడులే ప్రగతికి సోపానాలని సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన తొలి అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల క్రమంగా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకు భారీగా పడిపోవడం వల్ల పాఠశాలలో మూత పడడం మరికొన్ని మూతపడే పరిస్థితి చేరుకోవడం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వ పాఠశాలు పునాది. జీవనా నికి ప్రతి గ్రామస్థాయి నాయకులు రాజకీయ ప్రముఖులు యువజన సంఘాలు కుల సంఘాలు పూర్వ విద్యార్థులందరూ తమ బాధ్యత తమ వంతు బాధ్యతగా వ్యవహ రించాలన్నారు.గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల పట్ల అవగాహన పెంచుకుందాం "మన ఊరు మన బడి"ని రక్షించు కుందాం, విజయవంతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు.మన ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రారంభించిన "మన ఊరు మన బడి" కార్యక్రమం కేవలం ఒక పాలసీ మాత్రమే కాదనిఅది గ్రామాల విద్యా సంస్కృతిలో మార్పు తీసుకురావడానికి ఒక ఉద్యమంగా మారాల న్నారు . ప్రతి గ్రామస్థాయి ప్రజలు రోజుకు ఒక గంట సమయం కేటాయించి, ఈ కార్యక్రమంలో పాల్గొనాలని. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడంలో గ్రామస్థా యిలో ప్రజలందరూ సహకారం అవసరమని తప్పనిసరాని గుర్తెరు గాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య లభిస్తుందని. దేశంలో ఉన్న అనేక గొప్ప రాజకీయ నాయకులు అధికారులు ప్రభుత్వ బడుల్లోనే చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నారాని ఈ సందర్భంగాగుర్తుచేశారు.ఈ సత్యాన్ని మరువ కూడదన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల మళ్లీ విశ్వాసం కల్పించడానికి, "మన ఊరు – మన బడి" కార్యక్రమాన్ని ప్రజలు కలసి విజయవంతం చేయడానికి అందరూ ముందుకు రావాలని మరోమారు పిలుపు నిచారు.

## ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శాయిగూడెం గ్రామంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే వానకాలం దృష్టిలో పెట్టుకొని దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి మూడు నెలల ఉచిత రేషన్ పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా శాయిగూడెం గ్రామంలో కూడా మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది.కావున బిజెపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మరియు గ్రామ ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.

## గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం కొండ చుట్టూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారి సతీమణి అనిత గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. యాదగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి స్వాతి జన్మనక్షత్రం సందర్భంగా ఆదివారం ఉదయం యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పూర్ణకుంభంతో పలకగా దర్శనం అనంతరం అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామి ప్రసాదాన్ని అందజేశారు.కాగా ఈ గిరిప్రదక్షిణలో వేల మంది పాల్గొన్నారు.



## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రాయిపల్లి గ్రామానికి చెందిన ఇంద్రాల నరసింహ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.వీరివెంటా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

